**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేదీ : 14 జూన్, 2018.**

## రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేసిన బిజెపి కేంద్ర ప్రభుత్వం

కడపలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించడం సాధ్యంకాదంటూ కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ ఈ చర్య రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేయడమే. ఎన్నికల్లో విభజన హామీల అమలుతోపాటు పదేళ్ళు ప్రత్యేకహోదా ఇస్తామని వాగ్దానం చేసిన మోడీ పాలనలో రాష్ట్రానికి అడుగడుగునా అన్యాయమే జరుగుతోంది. ప్రత్యేకహోదా ఇవ్వం, ప్యాకేజి మాత్రమేనంటూ ప్రకటించిన కేంద్రం రైల్వే జోన్, రాజధాని నిర్మాణానికి నిధులు, రాష్ట్ర ఆర్థిక లోటు భర్తీకి నిధులు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకివ్వాల్సిన ప్యాకేజి ఒక్కొక్కటి తుంగలో తొక్కుతూ వస్తోంది. ప్రత్యేకహోదా విభజన చట్టంలో లేదని ఇంతకాలం నాటకాలు ఆడిన కేంద్రం ఇప్పుడు విభజన చట్టంలో స్పష్టంగా వున్న కడప, బయ్యారంలలో ఉక్కు ఫ్యాక్టరీల ఏర్పాటుకు మోకాలొడ్డింది. ఇది రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల పట్ల బిజెపి మోసపూరిత వైఖరికి నిదర్శనం. విభజన హామీలన్నీ అమలు జరిగే వరకు రాష్ట్రంలో ఉద్యమాలు కొనసాగుతూనే వుంటాయి. కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర పార్టీలు, సంస్థలు, వ్యక్తులు, మేధావులు కలిసి కట్టుగా ఉద్యమాలు నిర్వహించాలి. కడప ప్రజలు సాగించే పోరాటానికి సిపిఐ(యం) సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నది. ఎక్కడికక్కడ కేంద్ర ప్రభుత్వ విద్రోహ వైఖరికి నిరసన తెలియజేయాలని ప్రజానీకానికి సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి